అరవిందకి అర్ధరాత్రి మెలకువ వచ్చింది భర్తని తట్టి లేపుతూ అడిగింది

ఎవండీ! బాత్‌రూంకి వెళ్లాలి తోడు రారా అని

లైటేసుకుని వెళ్లు ఎం భయం? అన్నాడు అరవింద భర్త నిద్రమత్తులో

అరవింద తన ప్రక్కనే వున్న రెండు నెలల పాపకి దుప్పటి సరిగ్గా కప్పి లేచి గదిలో లైటూ బయట నడవా లైటూ వేసింది తలుపు తెరచుకొని బాత్‌రూంలోకి వెళ్లింది

తర్వాత వచ్చి లోపల గడియపెట్టి పడుకుంది లైటార్పేసి పాలు తోడేయడం మర్చిపోయిన సంగతి గుర్తుకువచ్చింది అప్పుడు మళ్లీ లేవడానికి బద్ధకంవేసి అలానే ఎడుకుంది వెంటనే నిద్ర పట్టలేదు

ఎదురుగా గోడమీద బయటనుంచి వీధి దీపం కాంతి పడుతోంది తెరచివున్న కిటికీలోంచి అందుకనె ఆ గదిలో బెడ్‌లాంప్ అవసరం వుండదు రాత్రుళ్లు

అరవింద కళ్లు చికిలించి చూసింది అనుమానంగా

సందేహంలేదు ఎదురుగా గోడమీద ఎదో నీడ నెమ్మదిగా కదులుతోందా నీడ భయంకరంగా వుందా నీడ మామూలు మనిషి నీడ కాదది రాక్షసుడి నీడలాగానో వుంది అది అతి పొడుగ్గా నెమ్మదిగా కదిలి మీద మీదకి వచ్చేస్తోంది వచ్చేసింది అరవింద గుండెలమీద కూర్చుంది నీడ రెండు చేతులతోనూ గొంతు నులుముతోంది గట్టిగా ఇద్దరు ముగురు అతిబలవంతులు మీద కూర్చున్నట్లుగా అనిపించింది అరవిందకి ఊపిరి అందటంలేదు కళ్లు తేలేసింది

గట్టిగా అరుద్దామని విశ్వప్రయత్నం చేసింది కాని అరవటం చేతకాలేదు కనీసం మూలగలేక పోయింది రెండు చేతులూ కాళ్లూ దబదబ బాదింది బాధగా

ఎక్కడో దూరంలోంచి వినబడినట్లుగా వినబడింది పాప ఏడుపు స్పృహతప్పినట్లుగా అయిపోయింది

అరవింద భర్త లేచి అరవిందని కుదుపుతూ అడిగాడు కంగారుగా ఎం అయింది! ఎమిటి? అంటూ

కొన్ని నిముషాల తర్వాత తెప్పరిల్లింది

ఎం జరిగింది? మళ్లీ అడిగాడు

అబ్బ! ఎదో నీడలాంటిది ఆ గోడమీద నుంచి వచ్చి నామీద వాలింది గుండెలమీద కూర్చుని గొంతు నకింది అరవనయినా అరవలేక పోయాను

ఆయన లేచి లైటు వెలిగించి చూసాడు ఎవరూ లేరు గదిలో మంచంకింద గాని బీరువా వెనకగానీ

ఎవరూ లేరు కలగని వుంటావ్ పడుకో అన్నాడు

కలకాదండీ ఇప్పుడేగా వచ్చి ఎడుకున్నాను ఇంకా నిద్రపట్టలేదు నిజంగా ఎదో నీడ మీద వాలింది అన్నది భయంతో గుండెలు టకటక కొట్టుకుంటూంటే

కాళ్లు కడుక్కొచ్చావా? అడిగాడాయన

లేదు జవాబు చెప్పింది

కాళ్లు కడుక్కొని మంచినీళ్ల తాగి ఎడుకో పైత్యంచేసి అలా భ్రమకలిగి వుంటుంది

భ్రమ కాదండి నాకెందుకో భయంగా వుంది నన్నానుకుని ఎడుకోండి మీకు పుణ్యం వుంటుంది అన్నది వణికే కంఠంతో

చాలాసేపటిదాకా నిద్రపట్టలేదు అరవిందకి ఇందాకటి సంఘటన తల్చుకుంటూనే ఒళ్లు జలదరిస్తోంది

అకస్మాత్తుగా కింద భాగంలోంచి పిల్లల ఏడుపు వినబడడంతో ఉలిక్కిపడింది అరవింద భర్తని కరచుకున్నట్లుగా పట్టుకుంది

పాపతో యిద్దరూ కిందకి వెళ్లారు ఆ ఏడుపు విని ఏం జరిగిందని అడిగారు

ఇంకేముంది నాయనా నా కూతురు నన్నాన్యాయంచేసి పోయింది కానుపయి నెలయినా కాలేదు ఎందుకో గట్టిగా అరిచింది నిద్రలో దగ్గరకి వెళ్లి చూస్తే అప్పటికే కళ్లు తేలేసింది ఎండంటి మరమరాలిని నా కప్పగించి వెళ్లి పోయింది

వెంటనే అరవింద భర్త చేయి గట్టిగా పట్టుకుని భీతిగా అన్నది

ఇందాక ఇందాక యమదూతేమోనండి కొంపతీసి పొరపాటున వచ్చివుంటాడేమో? నంది